**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 20-12-2018.**

# *పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో సెమీక్రిస్‌మస్‌లో పాల్గొని సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన పోలీస్ కమీషనర్*

డిసెంబర్-25 క్రిస్మస్ పండుగ సందర్భంగా ది. 20.12.2018న విజయవాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్‌మస్‌ను విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు పాల్గొని ప్రజలకు అలాగే విజయవాడ పోలీస్ సిబ్బంది మరియు అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులకు విజయవాడ పోలీస్ శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ, క్రిస్మస్ పండుగ వేడుకను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకుని, ఉత్తమ ప్రమాణాలతో కూడిన విజయాలు సాధించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా క్రొత్త సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించి అనంతరం క్రిస్‌మస్ కేక్‌ను పోలీస్ కమీషనర్ గారు కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ లా & ఆర్డర్ డిసిపి శ్రీ వెంకటప్పల నాయుడు ఐపిఎస్, సి.ఎస్.డబ్ల్యూ. డిసిపి శ్రీమతి ఉదయ రాణి, సి.ఎస్.బి ఏసిపి శ్రీ రమేష్ బాబు, పోలీస్ అధికారులు మరియు పోలీస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

--xx--